www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 21 ఫిబ్రవరి 2024 5 కాకినాడ

నిలిచిన రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి - యానాం

యానాం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో గత కొన్ని నెలలుగా సబ్ రిజిస్ట్రార్ లేకపోవడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సబ్ రిజిస్ట్రార్ స్థానంలో డిప్యూటీ తహశీల్దార్‌కు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించినా ఆయన సెలవులో వెళ్లిపోయారు. దీంతో యానాంలో రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ పనిపై వస్తున్న ప్రజలు రిజిస్ట్రార్ లేరని చెప్పడంతో వెనుతిరిగి వెళ్లిపోతున్నారు. గత కొన్ని నెలలుగా ఇదే తంతు నడవడంతో ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రార్ ఉంటారని కార్యాలయానికి రావడం, లేరని తెలుసుకుని వెళ్లిపోవడం అనేది నిత్యకృత్యంగా మారిపోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్షణమే సబ్ రిజిస్ట్రార్‌ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

లక్ష్యం ఘనం..ఆచరణ శూన్యం..!

- డీలా పడిన డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలు
- రెండు చోట్లే పనులు ప్రారంభం
- నిధులు విడుదల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం

కాకినాడ రూరల్ రమణయ్యపేటలో మధ్యలో నిలిచిన డిజిటల్ గ్రంథాలయం భవనం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేశామని వైసిపి ప్రభుత్వం జబ్బలు చరుచుకుంటుంది. అయితే క్షేత్రస్థాయిలో నిర్మాణాలు నత్త నడకకు పోటీ పడుతున్నాయి. కేవలం ప్రచార ఆర్భాటం కోసం వీటిని ఏర్పాటు చేశారా? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ఎక్కడ నిర్మాణాలు అక్కడే అన్నట్లుగా నిలిచిపోవడానికి నిధుల కొరతే కారణంగా తెలుస్తోంది. డిజిటల్ గ్రంథాలయాలపై ఆర్భాటపు ప్రకటనల కోసం చూపిన చొరవ నిధుల విడుదలలో మాత్రం చూపడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

లక్ష్యం ఇదీ

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు సాంకేతికతతో కూడిన సేవలందించేందుకు 2021 ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం 'వైఎస్ఆర్ విలేజ్ డిజిటల్ గ్రంథాలయాలను' ఏర్పాటు చేశారు. 2022 ఉగాది నాటికి మొదటి విడత, రెండో ఏడాది డిసెంబర్ నాటికి రెండో విడత, 2023 జూన్ నాటికి మూడో విడతలో మొత్తం పూర్తి చేయాలని లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఒక్కో గ్రంథాలయానికి రూ.30 లక్షలు ఖర్చు చేయాలని, భవన నిర్మాణానికి రూ.16 లక్షలు వెచ్చించాలనేది ప్రభుత్వ నిర్ణయం. మిగిలిన నిధులతో కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, ఇంటర్ నెట్, కుర్చీలు, ఫ్యాన్లు, పుస్తకాలు, పోటీ పరీక్షలకు అవసరమైన బుక్స్, పత్రికలు, దినపత్రికలు ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఒక ఎకరా స్థలంలో ప్రశాంత వాతావరణంలో భవనం ఉండే విధంగా కేటాయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. మూడు విడతల్లో అన్ని పంచాయతీల్లో డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. రెండేళ్లు దాటుతున్నా ఇప్పటి వరకు వీటి నిర్మాణాలలో పురోగతి కనిపించడం లేదు.

నిధులు విడుదలే అసలు సమస్య

పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉపయోగపడేలా లైబ్రరీలను ఏర్పాటు చేయాలని, పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి డిజిటల్ గ్రంథాలయంలో 50 నుంచి 60 మంది కూర్చునేలా ఆధునిక వసతులు కల్పించాల్సి ఉంది. అయితే వీటి నిర్మాణానికి నిధులు సమస్య వెంటాడుతోంది. కాకినాడ జిల్లాలో మూడు విడతల్లో 119 లైబ్రరీల నిర్మాణాలు మొదలు కావాల్సి ఉంది. కానీ రెండేళ్ళుగా కేవలం రెండు చోట్ల మాత్రమే నిర్మాణాలు మొదలయ్యాయి. కాకినాడ రూరల్ రమణయ్యపేటలో పునాది దశలో, యు. కొత్తపల్లిలో రూఫ్ లెవెల్లో నిర్మాణం ఆగిపోయింది. మిగిలిన కొన్నిచోట్ల స్థలాలు గుర్తింపు జరిగినా ఎక్కడా కూడా నిర్మాణాలు ప్రారంభం కాలేదు. మరి కొన్నిచోట్ల స్థలాల సమస్య వెంటాడుతుంది. దీంతో డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలు ఎప్పటికి ప్రారంభమవుతాయి, ఎప్పటికి పూర్తి అవుతాయనేది ప్రస్తుతానికి స్పష్టత లేదు. భవన నిర్మాణానికి కేటాయించిన రూ. 16 లక్షలు సరిపోవని కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి నెలకొంది. కంప్యూటర్ల కొనుగోలుకు ఐటీ శాఖకు నిధులు కేటాయించలేదు. మొత్తంగా డిజిటల్ సేవలు అందని ద్రాక్షలా మారాయి.

ధర్నా చౌక్ నుంచి బాలాజీ చెరువు వరకూ ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

డిమాండ్ల సాధన కోసం ఐక్య పోరాటాలు

- ఏపిజె ఎసి మహాధర్నాలో జిల్లా ఛైర్మన్ రామ్మోహనరావు

ప్రజాశక్తి - కాకినాడ

ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్ల సాధన కోసం ఏపి జెఎసి పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక ధర్నా చౌక్ వద్ద మహాధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఏపి జెఎసి జిల్లా ఛైర్మన్ గుద్దటి రామ్మోహనరావు మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన ఎస్ఎల్, జిపిఎఫ్ రుణాలు, డిఎ తదితర బకాయిలు అన్నీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. 11వ పిఆర్సి బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని మండి పడ్డారు. పిఎఫ్ సొమ్ము సకాలంలో అందక ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సిన దుస్థితి రావడం ఆవేదన కల్గిస్తుందన్నారు. దాచుకున్న సొమ్ము సమయానికి అందని పరిస్థితుల్లో నేటి పాలన సాగుతుందని దుయ్యబట్టారు. ప్రతీ నెల 1వ తేదీన జీతం, పింఛన్ వస్తాయన్న ఆశతో ఎదురు చూస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగులకు ఇంటిరియం రిలీఫ్ 30 శాతం ఇవ్వాలని, జిఐఎఫ్, ఏపిజిఐఎల్, సరెండర్ లీవ్‌లు, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలు, పిఆర్సి ఎరియర్స్‌ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షన్ అడిషనల్ క్వాంటమ్‌లో ఉన్న వ్యత్యాసాన్ని వెంటనే తొలగించి, పూర్తి స్థాయిలో పెన్షన్ దారులకు చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు కార్పొరేషన్ రహిత, పూర్తిస్థాయి వైద్య సౌకర్యం ఇహెచ్ఎస్ ద్వారా కల్పించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని, అవుట్ సోర్సింగ్‌లో పనిచేసే ఉద్యోగులకు [illegible] ప్రభుత్వ పథకాలు వర్తింపచేసే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి ప్రతి నెల మొదటి రోజునే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 12వ పిఆర్సి 30 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి జెఎసి కన్వీనర్ డి.వి.రాఘవులు, ఇతర జెఎసి నాయకులు పేపకాయల వెంకటకృష్ణ, పసుపులేటి శ్రీనివాస్, పాము శ్రీనివాస్, ఆర్‌వి.రమేష్, మోర్త శ్రీనివాస్, బి. మహేష్, దొరబాబు, కె.నగేష్, గోవిందరాజులు, తానీ షా, గిరిధర్, ప్రదీప్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైసిపిని బలపర్చండి : ఎంపీ బోసు

ప్రజాశక్తి - కాజులూరు

రాబోయే ఎన్నికల్లో వైసిపిని ప్రతీ ఒక్కరూ బలపర్చాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ కోరారు. సోమవారం మండలంలోని గొల్లపాలెం, మతుకుమిల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఈ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైసిపిని అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వెంకటసుబ్బారావు, చిన్నా రావు, వీరవెంకటరెడ్డి, శ్రీనివాసరావు, రామ్‌శేఖర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పిల్లి బోస్

పాత్రికేయులపై దాడి అమానుషం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన వైసిపి సిద్ధం సభలో ఫొటో జర్నలిస్టు శ్రీకృష్ణపై వైసిపి కార్యకర్తలు దాడి చేయడం అమానుషమని పలువురు పాత్రికేయులు అన్నారు. ఈ దాడిని నిరసిస్తూ మంగళ వారం ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందించారు. తక్షణమే జర్నలిస్టుపై దాడిచేసిన వారిని గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న పాత్రికేయులు

ఘనంగా మురళీ పుట్టిన రోజు వేడుక

ప్రజాశక్తి - కరప

మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బండారు మురళీ పుట్టినరోజు వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. పంతం నానాజీ తన యుడు సందీప్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పంతం నానాజీ పాల్గొని మురళీకి శుభాకాంక్షలు తెలిపారు.

మురళీని అభినందిస్తున్న నానాజీ

పోరాటాలతోనే హక్కుల సాధన

ప్రజాశక్తి - కాకినాడ

ఐక్య పోరాటాలతోనే హక్కులను సాధించుకోగలుగుతామని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు డి.ఎ.రత్నరాజు అన్నారు. మంగళవారం యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను ఐక్యంగా ఎదుర్కోవడం ద్వారానే హక్కులను సాధించుకోగల్గుతామని అన్నారు. ఉద్యోగులు ఎంతో కష్టించి క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తుంటే తగిన గుర్తింపు లేకపోగా జీతభత్యాలలో చాలా వ్యత్యాసం ఉందన్నారు. యూనియన్ నాయకురాలు నీరజ మాట్లాడుతూ శ్రమకు తగ్గ జీతాలు లేవని, అధికారుల వేధింపులు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులర్ కోసం పోరాటం సాగిందని, దాని ఫలితంగానే కొంతమంది రెగ్యులర్ అయ్యారని తెలిపారు అయితే కొంతమంది ఉద్యోగులను తప్పుదారి పట్టిస్తున్నారని, అటువంటి వారి పట్ల ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిఎన్ఎం శిక్షణ పొందుతున్న వారికి ఈ ఏడాది మార్చి నాటికి శిక్షణాకాలం పూర్తవుతుందని, వారిని వెంటనే స్టాఫ్ నర్సస్‌గా నియమించాలని, 2వ ఎఎన్ఎంలుగా పనిచేయుచున్న సుమారు 150 మందిని భేషరతుగా రెగ్యులర్ ఎఎన్ఎంలుగా నియమించాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ వరలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. యూనియన్ నాయకులు చీకట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, జివి.రమణ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రత్నరాజు

ఎంఎల్ఎ పట్టించుకోకపోవడం దారుణం

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగి భూములు స్థానికులకే ఇవ్వాలని 21 రోజులుగా స్థానిక ప్రజలు చేస్తున్న రిలే దీక్షలపై ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ స్పందించకపోవడం దారుణమని మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. స్థానిక ప్రజలు చేస్తున్న రిలే నిరహారదీక్ష శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గంకు చెందిన భూములను కాకినాడ రూరల్ నియోజకవర్గం లబ్ధిదారులకు ఇవ్వడం తగదన్నారు. కాకినాడ నియోజకవర్గంలో తాళ్లరేవు మండలం లబ్ధిదారులకు ఏ ఒక్కరికి ఇండ్ల స్థలాలు కేటాయించలేదని, అటువంటప్పుడు ఇక్కడి భూములు ఇతరులకు ఏ విధంగా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. చొల్లంగిలో ఉన్న భూములను స్థానికులకు ఇచ్చిన తర్వాత మిగిలి ఉంటే మండలంలో పక్క గ్రామాల లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. సమస్యను పట్టించుకుని పరిష్కరించాల్సిన ఎంఎల్ఎ 21 రోజుల గడిచినా స్పందించకపోవడం అప్రజాస్వామికమన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం రాగానే స్థానిక ప్రజలకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, నాయకులు గుత్తుల సాయి, కట్టా త్రిమూర్తులు, మందాల గంగ సూర్యనారాయణ, గర్రె లక్ష్మీనారాయణ, ఈతమూడి రాఘవ, చెల్లి అశోక్, సుబ్బరాజు పాల్గొన్నారు.

ఆందోళనకారులకు మద్దతు ఇస్తున్న సుబ్బరాజు

సోషలిజమే ప్రత్యామ్నాయం

సదస్సులో మాట్లాడుతున్న దువ్వా శేషబాబ్జి

ప్రజాశక్తి - పిఠాపురం

లెనిన్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా 'సోషలిజమే ప్రత్యామ్నాయం' అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో సిపిఎం నాయకులు దువ్వా శేషాబాబ్జి మాట్లాడుతూ లెనిన్ మరణించి వంద సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ సోషలిజమే ప్రత్యేక పాత్ర పోషిస్తుందన్నారు. బడా పెట్టుబడిదారుల వద్ద సంపద మూలుగుతోందని, అదే సంపద ప్రజల్లోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల బడా పారిశ్రామిక వేత్తలకు రాయితీలు కల్పిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నాయని అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై రాజకీయాలకు అతీతంగా ప్రజాసంఘాలు, అభ్యుదయవాదులు సమైక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సదస్సులో కోనేటి రాజు, చిన్న, విశ్వనాథం, మణి, నాగేశ్వరరావు, వీరబాబు, నూకరాజు, అప్పారావు, గోపి, చంటి, సత్యనారాయణరెడ్డి, సత్తిబాబు, రామకృష్ణ, సూర్యనారాయణ, మోహనచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల విధుల నిర్వహణ పట్ల అధికారులు అప్రమత్తతో ఉండాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలో 2024 అసెంబ్లీ, పార్లమెంట్ సాధారణ ఎన్నికల నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లుకు ఐటి అప్లికేషన్స్ నిర్వహణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇఎస్ఎంఎస్ ద్వారా మాత్రమే రిపోర్టులు, నివేదికలు పంపించాలన్నారు. గతంలో రిపోర్టులు మాన్యువల్‌గా పంపించేవారని తెలిపారు. అయితే ఈ దఫా మాన్యువల్‌గా ఆదేశాలు ఇవ్వడం గానీ, రిపోర్టులు పంపించడం వంటివి ఉండవన్నారు. అన్నీ ఇఎస్ఎంఎస్ ద్వారానే జరుగుతాయని, కావున ఇఎస్ఎంఎస్ నిర్వహణపై ప్రతీ ఒక్క అధికారి తగిన రీతిలో అవగాహన పొందాలని సూచించారు. ప్రతి ఎన్నికల అధికారికి ఇఎస్ఎంఎస్ నిర్వహణకు ఒక లాగిన్ ఇవ్వడం జరుగుతుందని, ఆ లాగిన్ ద్వారానే ఆదేశాలు వస్తాయని, అలాగే నివేదికలను పంపించాలని అన్నారు. ఇఎస్ఎంఎస్ మొబైల్ యాప్ అని గూగుల్ ప్లే స్టోర్ ద్వారా దీనిని డౌన్లోడ్ చేసుకుని అధికారి హోదా, మొబైల్ నెంబర్ తదితర వివరాలను నమోదు చేసి లాగిన్‌ను ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఎవరైనా ఇఎస్ఎంఎస్‌ను దుర్వినియోగం చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి, కాకినాడ డిఎల్‌డిఒ నారాయణమూర్తి, ఐటీ నోడల్ అధికారులు ఎస్ఐసిడిఐ ఒ.సుబ్బారావు, పెద్దాపురం డిఎల్‌డిఒ ప్రసాదరావు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, వివిధ కార్యాలయాల డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన ఎంఎల్ఎ చినరాజప్ప

ప్రజాశక్తి - సామర్లకోట

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మంగళ వారం పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప కలిశారు. నర్సీపట్నంలో శంఖారావ యాత్రలో ఉన్న లోకేష్‌ను ఆయన కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

లోకేష్‌తో మాట్లాడుతున్న చినరాజప్ప

అరాచక పాలనకు స్వస్తి పలకడమే లక్ష్యం

ప్రజాశక్తి - రౌతులపూడి

రాష్ట్రంలో ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యం కావాలని ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సత్యప్రభ పిలుపునిచ్చారు. మండలం లోని పలు గ్రామాల్లో ఆమె బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జల్దం గ్రామ పంచాయతీకి చెందిన వైసిపి కార్యకర్తలు ఈ సందర్భంగా టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రచ్చబండ నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాఘవపట్నంలో టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందించి రాబోయే ఎన్నికల్లో టిడిపికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు సత్యనారాయణ, ఎంపిపి గంటిమల రాజ్యలక్ష్మి, మాజీ ఎంపిపి భాస్కర్ బాబు, నాయకులు సాంబశివరావు, పర్వత సురేష్, స్థానిక సర్పంచ్ రాయిపల్లి లోవరాజు, సోమరౌతు చంద్రమౌళి పాల్గొన్నారు.

పార్టీ కండువాలు వేస్తున్న సత్యప్రభ

కార్టూ'నిజం'



ఎవరికిచ్చినా... తరువాత ఆత్మహత్యలు చేసుకునేది మనమేరా...!!

రోడ్డు చెంతనే మెడికల్ వ్యర్థాలు

రోడ్డుపక్కన కుప్పగా వేసిన మెడికల్ వ్యర్థాలు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలో ఒక ఆసుపత్రికి చెందిన మెడిసిన్ వ్యర్థాలు రోడ్డు చెంతనే వేస్తున్నారు. స్థానిక మెహర్ కాంప్లెక్స్ ప్రాంతంలో స్టేట్ బ్యాంక్ ఎదురుగా గల ఒక ఆసుపత్రికి చెందిన ప్రమాదకరమైన సిరంజీలు, సూదులు, ఇతర వ్యర్థాలను యథేచ్ఛగా రోడ్డు ప్రక్కన కుప్పలుగా వేస్తున్నారు. నిత్యం ప్రజల రద్దీతో ఉండే రోడ్డులో ప్రజలతోపాటు పశువులు సంచారం చేస్తుంటాయి. అయితే ప్రమాదకర సూదులు గుచ్చుకుంటే ప్రజలు లేనిపోని రోగాల భారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పశువులు ఈ వ్యర్థాలను తినే ప్రయత్నంలో సూదులు, సిరంజీలను మింగేస్తున్నాయి. ఇంతటి ప్రమాదం ఉన్న మెడికల్ వ్యర్థాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆరుబయట నివాసాల మధ్య కుప్పలుగా వేస్తున్న ఆసుపత్రి యాజమాన్యంపై మున్సిపల్ యంత్రాంగం చూసిచూడనట్లు వ్యవహరించడాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట హైస్కూల్‌లో 1974 - 75 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న ఓ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించారు. మండలంలోని కాట్రావులపల్లి గ్రామానికి చెందిన జగత దుర్గా ప్రసాద్ కుమారుడు వరసిద్ధి వెంకటేశ్వరరావు అంగవైకల్యంతో మానసిక రోగిగా బాధపడుతున్నాడు. ఇప్పటి వరకూ దుర్గా ప్రసాద్ వివిధ ఆసుపత్రులకు తిప్పి వైద్యాన్ని అందిస్తున్నాడు. అయితే బెంగుళూరులో మెరుగైన వైద్యాన్ని అందిస్తే అతని ఆరోగ్యం కుదుటపడుతుందని వైద్యులు సూచించారు. ఇందుకు రూ.12 లక్షల వరకూ ఖర్చువుతుందని తెలిపారు. దీంతో తన కుమారుడి వైద్యానికి ఆర్థిక సాయం అందించాలని సోషల్ మీడియా ద్వారా దాతలకు విజ్ఞప్తి చేశాడు. 1974-75 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన మాజీ ఉప సర్పంచ్ ముసిరెడ్డి నాగేశ్వరరావు స్పందించి ఆ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులను సంప్రదించి రూ.21,500 నగదును సేకరించి బాధిత కుటుంబానికి అందించారు. అలాగే మాజీ సర్పంచ్ సీతారామయ్య రూ.5 వేలు సాయానిన అందించారు. పూర్వ విద్యార్థులు, స్థానిక టిడిపి నాయకులు కుంచే సీతారామయ్య, జర్నలిస్ట్ అడపా వెంకట్రావు, రిటైర్డ్ హెచ్‌ఎం కె.ఉదయభాస్కర్, రిటైర్డ్ ఆర్ఐ నీలి లోవప్రకాష్, ఎస్‌వివి అప్పారావు, మానేపల్లి వీరేశ్వర రావు ఆర్థిక సాయాన్ని అందించారు.

బాధజతుడికి నగదు సాయాన్ని అందిస్తున్న పూర్వ విద్యార్థులు

వరుపుల ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - శంఖవరం

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రత్తిపాడు వైసిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సుబ్బారావు మండలంలోని ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మంగళ వారం మండపం గ్రామంలో ఎంపిపి పర్వత రాజబాబు, ఇతర నాయకులతో కలిసి ఆయన ఇంటింట ప్రచారాన్ని చేపట్టారు. తొలుత వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఇంటింటా ప్రచారంలో ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎస్‌సి ఏరియాలో కమ్యూనిటీ భవనం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎంఎల్ఎగా గెలిచిన వెంటనే ఎస్‌సి ప్రాంత ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ భవనాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుల పర్వత వివేక్, కొండపల్లి అప్పారావు, డి.సతీష్, బి.వెంకన్నబాబు, కె.మాణిక్యం, వెంకటరత్నం, వీరబాబు పాల్గొన్నారు.

ఓట్లను అభ్యసిస్తున్న వరుపుల సుబ్బారావు

నేరాలు ఘోరాలు

కోడి పందేలు ఆడుతున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి -మామిడికుదురు

మండలంలోని ఆదుర్రులో కోడి పందేలు ఆడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి నట్లు నగరం ఎస్ఐ పి.సురేష్ మంగళవారం తెలిపారు. వారి వద్ద నుంచి 2 కోళ్ళు, 2 కత్తులు, రూ.1750నగదు స్వాధీనం చేసుకున్నా మన్నారు.నిందితులను కోర్టు లో హాజరు పరుస్తామన్నారు.

ప్రమాదానికి గురైన బస్సు

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బస్సు

ప్రజాశక్తి-నల్లజర్ల

ఒడిశా రాష్ట్రం నబరంపూర్ నుంచి విజయవాడకు వెళుతున్న ఆర్‌టిసి బస్సు నల్లజర్ల చెక్ పోస్ట్ వద్ద మంగళవారం తెల్లవారుజామున అదుపుతప్పి విద్యుత స్తంభాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. తెల్లవారుజామున 5:15 గంటల సమయంలో అదుపుతప్పి రోడ్డు పక్కన విద్యుత్ స్తంభం, ఇతర ప్రైవేట్ ఎలక్ట్రికల్ బోర్డులను ధ్వంసం చేసుకుంటూ మరో మోటార్ బైక్‌ను ఢీకొంది. విద్యుత్తు స్తంభం విరిగిపోవడంతో వైర్లు తెగి బస్సుపై పడ్డాయి. బస్సు రన్నింగ్‌లో ఉన్నందున వెంటనే వైర్లు కింద పడిపోవడంతో ప్రమాదం తప్పింది అప్పటికి బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు కండక్టర్ మహంతి తెలిపారు. విద్యుత్ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపేశారు. ఇటీవల రుడా ఆధ్వర్యంలో సెంట్రల్ లైటింగ్‌కు సంబంధించి చెక్ పోస్ట్ నుంచి డివైడర్‌ను నిర్మిస్తున్నారు. రోడ్డును వెడల్పు చేయకుండా డివైడర్ పనులు చేపట్టడంతో ఇరుకుగా మారింది. ఈ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 17న సామర్లకోట పోలీసులు జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో దొరికిపోయిన ఇద్దరికి జైలు శిక్ష, జరిమానా న్యాయమూర్తి విధించారు. కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన వేమగిరి లోవరాజుకి రెండు రోజులు జైలుశిక్ష, కాకినాడకు చెందిన భూసా శ్రీనుకు రూ.10 వేలు జరిమానా కాకినాడ ఐదవ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పునిచ్చింది.

వాలంటీర్లను సత్కరిస్తున్న వరుపుల

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రభుత్వానికీ, ప్రజలకు మధ్య వారధులుగా సేవలందిస్తున్న వాలంటీర్లు అభినందనీయులని మాజీ ఎంఎల్ఎ వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలో విశేష సేవలందిస్తున్న వాలంటీర్లకు మంగళవారం సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి సేవామిత్ర, సేవా రత్న, సేవావజ్ర పురస్కారాలను ఎంఎల్‌సి అనంత బాబుతో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం సేవలందించిన వాలంటీర్లు అభినందనీ యులన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంఖవరం ఎంపిపి పర్వత రాజబాబు, కడప పార్థసారథి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పాల్గొన్నారు.

హక్కులు, చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - కరప

బాల్యవివాహాలు, బాల, బాలికల హక్కులపై అవగాహన అవసరమని సిడిపిఒ వై.లక్ష్మి అన్నారు. ఐసిడిఎస్, డిఆర్‌డిఎ సంయుక్తంగా విఒలు, విఎఎస్‌లకు సిడిపిఒ అధ్యక్షతన మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలు చేసిన వారికి రూ.1 లక్ష జరిమానాతోపాటు, రెండేళ్ళ జైలు శిక్ష విధించే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. జిఒ నెంబర్.31 ప్రకారం మండల, గ్రామ స్థాయిల్లో బాల్య వివాహ నిర్మూలనా అధికారులను నియమించడం జరిగిందని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు. సిడిపిఒ లక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో బాల బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహనను పెంచుకోవా లన్నారు. అంగన్‌వాడి సెంటర్‌లో అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం దేవి, జిల్లా బాలల పరిరక్షణా విభాగం ఒఆర్‌డబ్ల్యుఎస్ ఎస్.చిన్నబాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పి.రాజేశ్వరి, కె.అన్నపూర్ణ పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ

-పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడికక్కడ మురుగునీరు పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి పోయి ప్రజలను అనారోగ్యపాలు అవుతున్నారు. వృద్ధి చెంది ప్రజలకు వణుకు పుట్టిస్తున్నాయి. జగ్గంపేట గ్రామంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో డ్రయినేజీ వ్యవస్థ దారుణంగా తయారైంది. డ్రెయినేజీలో పూడి క తొలగించక పోవడంతో దుర్గంధం వెదజల్లుతుంది. మురికి కాలువలు దోమలకు అవాసలుగా మారాయి. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న తరుణంలో అధికారులు, సిబ్బం ది డ్రెయినేజీ నిర్వహణపై దృష్టి సారించకపోవడంతో గ్రామ స్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. మండల కేంద్రమైన జగ్గంపేట శ్రీరామ్ నగర్, నెహ్రూ కాలనీ, అదేవిధంగా రామవరం గ్రామం లో డ్రెయిన్లలో పూడికతీత చేపట్టక పోవడంతో అధ్వానంగా మారాయి. దీంతో పందులు విచ్చలవిడిగా సంచరించడంతో సైన్ఫ్లూ, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదముం దని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీనిపై పంచాయతీ సిబ్బంది, అధికారులకు చెప్పినా స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

శ్రీరామ్‌నగర్‌లో డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్త

పూడికను తొలగించండి

డ్రెయినేజీలలో పూడికను తొలగిస్తే మురుగు నీరు ప్రవహించే మార్గం ఉంటుంది. వీటి వల్ల రాత్రి సమయాల్లో దోమలు విచ్చలవిడిగా పెరిగిపోవడం వల్ల ప్రజలు పలు రోగాలకు గురి అవుతున్నారు. అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా చీమ కుట్టినట్లు ఉండటం లేదు. సంబధిత అధికారులు స్పందించి డ్రయినేజీల్లో పూడికిను తీసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

-జత్తుక నాగేశ్వరరావు, అధ్యక్షులు, ఆర్‌పిఐ, ఉమ్మడి తూర్పు గోదావరి జిలా.

శ్రీనుకి మోస్ట్ యాక్టివ్ ప్రెసిడెంట్ అవార్డు

ప్రజాశక్తి - యానాం

లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ ప్రెసిడెంట్ పులవర్తి శ్రీనుకి మోస్ట్ యాక్టివ్ ప్రెసిడెంట్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సేవా రామేతి ఆధ్వర్యంలో రీజియన్ 1 వారు నిర్వహించిన రీజియన్ కాన్ఫరెన్స్లో లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయకి నాలుగు అవార్డులు లభించాయని తెలిపారు. దానిలో కంటిచూపుకు సంబంధించి ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినందుకుగాను మొదటి బహుమతి, ప్రజలకు అవసరమైన కార్యక్రమాలను నిర్వహించినందుకు రెండో బహుమతి, క్లబ్‌కి సంబంధించి ప్రోత్సాహక బహుమతి, మోస్ట్ యాక్టివ్ ప్రెసిడెంట్ అవార్డు లు లభించాయన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు, సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రీజియన్ చైర్‌పర్సన్ ముదునూరి శ్రీరామరాజు చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, చిక్కాల నరసింహమూర్తి, డివివి సత్యనారాయణ, సతీష్ చంద్ర, చెక్కల అరుణ్ కుమార్, తిరుమల నాయుడు, కనకాల నరసింహమూర్తి, ఆరిశెట్టి రాజేష్, గుండా బత్తుల ప్రసాద్, చందు, శరణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

అవార్డును అందుకుంటున్న పులవర్తి శ్రీను

ఘనంగా రామస్వామి వర్ధంతి

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రసిద్ధ ఎక్కిరాల రామ స్వామి 40వ వర్ధంతిని మంగళవారం రామస్వామి ఆచార్య ధ్యాన మందిరంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ పూజల్లో పెద్దాపురం ఎం ఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ గురువుల ఆశీస్సులు పొందెందుకు అందరూ ఆధ్యాత్మిక భావాలతో మెలగాలన్నారు. ఈ సందర్బంగా మల్లిఖార్జున స్వామిచే గురుతత్వం పై ప్రవచనం చేశారు. అనంతరం పట్టణ వీదుల్లో శోభా యాత్ర నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పలువురు భక్తులతో పాటు టిడిపి నాయకులు కుమారస్వామి, శ్రీకాంత్, జగదీశ్, వాసు పాల్గొన్నారు.

పిఠాపురంలో లోకల్ అభ్యర్థి లేరా..?

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

పిఠాపురం నియోజకవర్గంలో ఇతర పార్టీలకు లోకల్ అభ్యర్థులే లేరా అని మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ ప్రశ్నించారు. మంగళవారం మండలంలోని కొండవరం గ్రామంలో వైసిపి నాయకుడు పెట్రోల్ బంక్ అధినేత చెలికాని జగదీష్ టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో వర్మ తోపాటు, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి పాల్గొని చలి కాని జగదీష్‌కు టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండవరం గ్రామంలో జగదీష్ టిడిపిలోకి రావడంతో పార్టీ మరింత బలోపేతం అయిందన్నారు. ఆయన తోపాటు వందలాది మంది పార్టీలోకి చేరికతో పిఠాపురంలో టిడిపి, జనసేన జెండాలు ఎగరడం ఖాయమన్నారు. వైసిపికి లోకల్ అభ్యర్థి కరువయ్యారని వర్మ దుయ్యపట్టారు. కరోనా సమయంలో కనిపించని నాయ కులు ఎన్నికల వేళ శుభకార్యాలలో బూరెలు అప్పడాలు వేస్తూ ఓటర్లను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. గెలిచిన ఓడిన మీ వర్మ మీతోనే ఉంటాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు పిల్లి సత్తి బాబు, మాజీ జడ్‌పిటిసి బత్తుల చైతన్యరాజేష్‌కుమార్, మండల అధ్యక్షులు అనిశెట్టి సత్యానంద రెడ్డి, దేవరపల్లి రామారావు, పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ వర్మ

అగ్ని బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని సబ్ ప్లాన్ ఏరియాలో గల శృంగధార గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఎంపిపి పర్వత రాజబాబు ఆర్థిక సాయాన్ని అందించారు. విద్యుత్ షార్ట్ షర్క్యూట్‌తో రెండు రోజుల క్రితం గిట్ల చిన్నబ్బాయి, తుంపటి అర్జున, కాబోజు శ్రీను కుటుంబాలు సర్వం కోల్పోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎంపిపి రాజబాబు దంపతులు బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారికి అవసరమైన బియ్యం, కూరగాయలు, నగదు అందజేశారు. ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు వచ్చే సాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల ప్రారంభించిన వేళంగి నుంచి శంఖవరం వెళ్ళే ప్రధాన రహదారి పనులను ఆయన పరిశీలించారు. వేళంగిలో జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఏర్పాటు చేసిన రెండో విడత వైఎస్ఆర్ కంటి వైద్య శిబిరాన్ని ఎంపిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువనేత పర్వత వివేక్, సర్పంచ్‌లు ఈగల విజయదుర్గ, గుండు శ్రీదేవి, మేకల సత్యనారాయణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యవసర సరుకులు అందిస్తున్న ఎంపిపి రాజబాబు

కన్నులపండుగగా కాలభైరవ తీర్థం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని కోరంగి పంచాయతీలో ఉన్న కాలభైరవ తీర్థం కన్నులపండుగగా జరిగింది. తీర్థంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలకుచెందిన భక్తులు వేలాదిగా తరలివచ్చి కాలభైరవుని దర్శించుకున్నారు. ఆలయ అనువంశీకులైన చిన్న బొడ్డు, పెద్ద బొడ్డు వెంకటయ్యపాలెం, గాడి మొగ పంచాయితీలోని పలు మత్స్యకార గ్రామాలు, కోరంగి పంచాయతీలోని సీతారాంపురం యాదవ సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పలు ప్రాంతాల నుంచి కోలాహలంగా అప్పన్న ఎద్దుల ఊరేగింపుతో కాలభైరవుడు తీర్థానికి ప్రజలు తరలివచ్చారు. కోల సంబరం, మంగళ వాయిద్యాలతో మండుతున్న కోలపై నూనె పోసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ మహాలక్ష్మి చేపల వర్తక సంఘం ఆధ్వర్యంలో వచ్చిన భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.

భక్తులతో చందడిగా ఉన్న ఆలయ ప్రాంగణం

మద్య నిషేధంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మద్యం, మాదవద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ మంగళవారం అవగాహన ర్యాలీ జరిగింది. అమీనాబాద్ జంక్షన్ నుంచి మాయాపట్నం, సురడపేట మీదుగా ఉప్పాడ పంచాయతీ పరిధిలో ఉన్న పలు గ్రామాలలో మద్యపాన నిషేధం పట్ల అవగాహన కల్పిస్తూ పాదయాత్ర చేపట్టారు ఈ సందర్భంగా మద్యపాన నిషేధ ప్రసార కమిటీ అధ్యక్షులు బి ప్రభుదాస్ మాట్లాడుతూ మద్యాన్ని సేవించడం వల్ల అనేక మంది అనారోగ్యాల పాలై మృతి చెందుతున్నారని, దీనివల్ల ఆయా కుటుంబాల భవిష్యత్ అంధకారంగా మారుతుందన్నారు. మద్యాన్ని వీడి ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలు మద్యపాన నిషేధంపై హామీలు ఇస్తున్నాయని, అధికారంలోకి వచ్చాక ఆ హామీని అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు ఎం.కరుణప్రసాద్, ఎన్. సూర్యనారాయణ, కె.నాగేశ్వరరావు, పాల్ రాజ్, కూరాకుల సింహాచలం, ఎం రఫీస్, పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కమిటీ నిర్వాహకులు

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ

కళ్యాణమస్తుతో రూ.2.66 కోట్ల లబ్ధి

కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకం ద్వారా రూ.1.66 కోట్ల లబ్ధి చేకూరినట్లు కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా తెలిపారు. గత ఏడాది అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికంలో వివాహాలు చేసుకున్న వారిలో అర్హులైన వారికి సిఎం జగన్మోహన్ రెడ్డి మంగళవారం బటన్ నొక్కి నిధులను విడుదల చేశారు. కలెక్టరేట్‌లో జరిగిన ఇందుకు సంబంధించిన కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళదీప్తి, డిఆర్‌డిఎ పిడీ శ్రీరమణ, మెప్మా పిడీ ప్రియంవద పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు చెందిన పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహ కార్యక్రమాలకు ప్రభు త్వం ఆర్థిక సాయాన్ని అందిస్తుందన్నారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాలకు అర్హులు కావాలంటే 10వ తరగతి ఉత్తీర్ణత, వధువుకు కనీస వయోపరిమితి 18 ఏళ్ళుగా, వరునికి 21 ఏళ్ళు ఉండాలని ప్రభుత్వం నిర్ధేశించిందని తెలిపారు. చిన్నారులు 10వ తరగతికి వచ్చేసరికి 15 ఏళ్ళ వయసు వస్తుందని తెలిపారు. అమ్మఒడి పథకం ద్వారా ఇంటర్ వరకూ చదువుకోవడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. కళ్యాణమస్తు, షాదీ తోఫాలలో వధువుకు 18 ఏళ్ళు, వరునికి 21 ఏళ్ళ వయో పరిమితి ఉండటంతో ప్రభుత్వం విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్, వసతి దీవెన ద్వారా ఏటా రూ.20 వేలు వరకూ ఆర్థిక సాయం వస్తుందని తెలిపారు. ఈ ప్రోత్సహకాలతో వారు గ్రాడ్యుయేషన్‌లో చేరుతారనే నమ్మకంతోనే ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. దీనికితోడు బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడానికి దోహదం చేస్తుందన్నారు. ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం పూర్తయిన వెంటనే సంబంధిత పథకాల ద్వారా నగదును చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: KAKINADA
O.S. 694/2021; I.A. 665/2021

Between:
CHIRLA VIJAYA BHAVANI REDDY ...Petitioner
and
KANNEGANTI (KONNEGANTI) INDIRA ...Respondent

To,
Kanneganti (Konneganti) Indira, W/o. Durganand, Hindu Aged 60 Years, House Wife, resident of D.No. 16-23-65/2, Road No. 2, Pallamraju Nagar, Kakinada, Kakinada JCJC.

పై నెంబరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు మీకు నోటీసు ఈ ప్రకటన పూర్వకంగా తెలియచేయడమైనది. మీరు **ది. 13-03-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

|| By Court Order ||
VASUDHA SRINIVASU B.Sc., B.L.
ADVOCATE
Flat - 4, Bharani Apartments, Kamaladevi St., Gandhi Nagar, KAKINADA. Cell : 98486 54030
Kakinada. Dt: 20-2-2024

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 497/2023, FDP 6/2022 FDIA 424/2022, O.S. 886/2014

Between:
బొంతుపల్లి @ బొడ్డుపల్లి సత్య వసుంధర -పిటీషనర్
AND
1. బొంతు రమేష్‌బాబు, S/o. సూర్యనారాయణ, వయస్సు 52 సం॥లు, R/o. D.No. 2-256, వలసపాకల, వాకలపూడి శివారు, కాకినాడ మండలం, కాకినాడ జిల్లా.
2. లింగాల విజయదుర్గ, W/o. శ్రీనివాసరావు, వయస్సు 49 సం॥లు, ఫ్లాట్ నెం.8, 4వ ఫ్లోర్, సరోజిని టవర్స్, వీధి నెం. 21, CBM కాంపౌండ్, విశాఖపట్నం.
3. కిల్లంశెట్టి సాయి శైలజ, W/o. రవిప్రసాద్, ఫ్లాట్ నెం. జి4, చంద్రతేజ అపార్ట్‌మెంట్, వీధి నెం.21, CBM కాంపౌండ్, విశాఖపట్నం.
-1, 2, 3 రెస్పాండెంట్లు

పై గ్రంధంలో SBI, APSB క్వార్టర్స్ బ్రాంచ్, కాకినాడ నందు బొంతు సూర్యకాంత గోల్డ్ లోన్ A/c. No. 62282408721 అకౌంట్ నందు కుదువబెట్టిన 27 గ్రాములు బంగారం ఆభరణములను, పై కోర్టు ఆర్డర్ ప్రకారం అడ్వకేట్ కమిషనర్ అయిన నేను సదరు 27 గ్రాములు బంగారు ఆభరణములను **ది. 02-3-2024వ తేదీన 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు యందు ఉదయం 11 గంటలకు** బహిరంగ వేలం జరుపుచున్నందున ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

డి.వెంకట్రావు, అడ్వకేట్ కమిషనర్
రాజమండ్రి రాజమండ్రి
20-2-2024 సెల్: 9948258114

CHANGE OF NAME

I Undersigned KOVIRI BANGARIAH (Old Name) S/o K.Ammorayya, D.No. 48-4-40, surada vari street, municipal school, golila peta, Kakinada (Urban), East Godavari, Andhra Pradesh-533002. Have changing my name from KOVIRI BANGARIAH (Old Name) to **KOVIRI BANGARAYYA** (New Name) henceforth I am being called as **KOVIRI BANGARAYYA** (New Name) for all Purposes.

నోటీసు
మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 78/2023

Between:
Canara Bank, మండపేట బ్రాంచి, Rep. by its Manager. -వాది
AND
బలభద్రుని శ్రీనివాస్, S/o. నాగ సుబ్రహ్మణ్య సత్యం, డో.నెం. 28-2-19, వల్లూరివారి వీధి, మండపేట. -ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తము పై కోర్టులో **దివి. 21-3-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున ప్రతివాది పై తేదీన ఉదయం 10.30 ని॥లకు** కోర్టుకు హాజరు కావలెను. లేనిచో ప్రతివాది పరోక్షమున తీర్మానము కాబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

(By Order of the Court)
S.V.V.S.N.MURTHY
Advocate & Notary
ఆలమూరు Alamuru
ది.21-2-2024 Cell: 9490353522

IN THE COURT OF THE HON'BLE IST ADDL.JUNIOR CIVIL JUDGE CUM XII ADDL METROPOLITIAN MAGISTRATE AT: RAJENDERNAGAR
O.S.No. 521 of 2021

Between:
Sri Kottapalli Trinaga Raju and another ...Plaintiffs
AND
Sri Pallacholla Ayyappa Naidu and others ...Defendants

To,
(1) Appana VSND Ganeshwara Rao S/o. Not known to the Plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Not Known, Occ: not Known to the plaintiff ,Hno : 4-76, MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District-Pin-533 254.A.P.State. (D-7)
(2) Aniki Kumar S/o. not known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major, Occ: not Known to the plaintiff ,Hno : 4-76, MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District-Pin-533 254.A.P.State. (D-8)
(3) Dorababu Rajolu S/o. not known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major , Occ: not Known to the plaintiff ,Hno : 4-76, MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal, E.G.District-Pin-533 254.A.P.State. (D-9)
(4) Mangena shiva Sankar Prasad S/o. nor known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major, Occ: not Known to the plaintiff , Hno : 4-76 ,Mangena Varri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District- Pin-533 254. A.P.State. (D-10)
(5) P.shareen Babu S/o. not known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major , Occ: not Known to the plaintiff ,Hno : 4-76,MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District-Pin-533 254.A.P.State. (D-11)

Please take notice that the Plaintiffs has filed the above suit for Declaration and cancellation of sale deeds and Recovery of Possession , hence hon'ble court was order to appear before the court and the matter is posted to **01-03-2024 at 10:30am** for your appearance the above said court in person or by an Advocate duly instructed. If you fail to appear before the above said court the matter will be heard and determined in accordance with law.

(BY ORDER OF THE COURT)
V.UMAPATHI SARMA, B.NARASIMULU
ADVOCATES,
HNo: 10-3-311/4. CASTLEHILLS, ROAD NO:2,VIJAYANAGAR COLONY,HYDERABAD.
CELLNO: 9849765318

In the Court of the Senior Civil Judge at Kakinada
E.P. No. 2/2023 in **O.S. No. 186/2014**

Between:
Karri Lakshmi Narayana Reddy ...DHr
AND
Nalla Ramesh ...JDr

To:
Nalla Ramesh, S/o. Ambedkar, R/o. D.No. 54-4-D1, Vogipolamma gari Street, Near Small Market, Jagannadhapuram, Kakinada Town and Mandal.

పై నెంబరు అమలు గ్రంథములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండగా తప్పించుకొని తిరుగుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 29-2-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డా॥ మేడపాటి ధర్మారెడ్డి
అడ్వకేట్, ప్రతాప్‌నగర్, కాకినాడ
సెల్: 8099505050
సిహెచ్.ఎస్.ఆర్.కె.నాగేశ్వరరావు
అడ్వకేట్, అమలాపురం

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: KAKINADA
O.S. 694/2021

Between:
CHIRLA VIJAYA BHAVANI REDDY ...Plaintiff
and
KANNEGANTI (KONNEGANTI) INDIRA ...Defendants

To,
Kanneganti (Konneganti) Indira, W/o. Durganand, Hindu Aged 60 Years, House Wife, resident of D.No. 16-23-65/2, Road No. 2, Pallamraju Nagar, Kakinada, Kakinada JCJC.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు మీకు నోటీసు ఈ ప్రకటన పూర్వకంగా తెలియచేయడమైనది. మీరు **ది. 13-03-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

|| By Court Order ||
VASUDHA SRINIVASU B.Sc., B.L.
ADVOCATE
Flat - 4, Bharani Apartments, Kamaladevi St., Gandhi Nagar, KAKINADA. Cell : 98486 54030
Kakinada. Dt: 20-2-2024

మహారాజశ్రీ చైర్మన్ మోటార్ యాక్సిడెంట్ క్లెయిం ట్రిబ్యునల్-కమ్-మొదటి అదనపు జిల్లా న్యాయస్థానం-సూర్యాపేట
O.P. No: 176 of 2019

Between:
1. రింగు ఆర్యా తండ్రి: యాదగిరి(లేట్) వయస్సు: 11సం॥లు (మైనర్ కాబట్టి నాయనమ్మ రింగు బక్కమ్మ సంరక్షకురాలు)
2. రింగు బక్కమ్మ భర్త: ముత్తయ్య(లేట్) వయస్సు: 66 సం॥లు .....వాదులు
మరియు
1. A.అంజమ్మ W/o వెంకటరావు
2. కుకునూరి సోమరాజు S/o వెంకటరావు

టు:
1. A.అంజమ్మ W/o వెంకటరావు వయస్సు: మేజర్, వృత్తి: బిజినెస్ R/o జెగురుపాడు, మండలం:కడియం, జిల్లా: తూర్పుగోదావరి, A.P
2. కుకునూరి సోమరాజు S/o వెంకటరావు, వయస్సు: 56 సం॥లు, వృత్తి: డ్రైవర్ R/o ధవళేశ్వరం, రాజమండ్రి పట్టణం, తూర్పుగోదావరి జిల్లా. A.P

మీపై వాది పైన చూపబడిన కోర్టులో దావా వేసినారు. అట్టి దావాలో ఎన్నిసార్లు సమన్స్ పంపినను మీనుండి వాపస్ వచ్చినవి. కాబట్టి ఈ ప్రకటనను మీరు నోటీస్‌గా భావించగలరు. పై దావా మీయొక్క హాజరు నిమిత్తము తేదీ: **05-03-2024 రోజున కలదు.** కావున మీరు స్వయంగా గానీ, మీ ఆర్డర్ పొందిన న్యాయవాది గారి ద్వారా గానీ పైకోర్టులో ఉదయం 10:30 ని॥లకు హాజరై జవాబు దాఖలు చేసుకోగలరు. లేనిచో పై దావా మీపరోక్షంగా తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//
ఇట్లు
దపుకు మల్లయ్య MA, LLM, ఆర్. శంకరయ్య BA LLB, దపుకు వంశీ B.Tech. LLB (Honors), అడ్వకేట్స్, సూర్యాపేట
సెల్: 9948245650

గొల్లప్రోలు నగరపంచాయతి కార్యాలయం
ఆర్.ఓ.సి. నెం. 10/2024/ఎ1 తేది.20-02-2024

2వ ప్రకటన బహిరంగ వేలం నోటీసు

గెజిట్ నెం. 52/2024, ది. 08-02-2024వ తేదీ నందు ఆమోదించబడిన రేట్లు ప్రకారం గొల్లప్రోలు నగరపంచాయతీ వారు నిర్ణయించిన హద్దులలో 2024-2025 సంవత్సరమునకు డైలీ మార్కెట్టు రోడ్డు మార్జినుల యందు రుసుములు (ఆశీలు) వసూలు చేసుకొనుటకు రెండవ బహిరంగ వేలం ది. 28-02-2024వ తేదీ బుధవారం ఉదయం 11.00 గం॥లకు గొల్లప్రోలు నగరపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించబడును.

వేలం పాటలో పాల్గొనదలచిన వారు కమిషనరు, గొల్లప్రోలు నగరపంచాయతీ వారి పేరున లక్ష రూపాయలు డి.డి లేదా నగదు రూపంలో డిపాజిట్ చేయవలెను మరియు రూ. 3,00,000/- మూడు లక్షల రూపాయలకు సాల్వెన్సీ సర్టిఫికెట్ సదరు ఆస్తి తాలూకు దస్తావేజులు, ఇ.సి., గొల్లప్రోలు నగరపంచాయతీ కార్యాలయంలో సమర్పించిన వారు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు అని తెలియపర్చడమైనది. ఇతర వివరములకు కార్యాలయ పని వేళలో సంబంధిత సిబ్బందిని సంప్రదించవలెను.

గమనిక: వేలం పాటలో మార్కెట్ హక్కులు పొందిన వారు తప్పనిసరిగా లీజు అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ చేయించి కార్యాలయమునకు దాఖలు చేయవలెను. ఆవిధముగా చేయని యెడల లీజు రద్దు చేయబడునని తెలియపర్చుడమైనది.

సం/- **శ్రీ టి.రవికుమార్**
కమిషనరు, గొల్లప్రోలు నగరపంచాయతి